# పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల పట్ల తక్షణమే స్పందించాలి

**సైబర్ మోసాలు, మాధకద్రవ్యాల పట్ల కలుగు అనర్ధాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి**

**వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్., ఐపిఎస్...**




వాయిస్ టుడే రాజన్న సిరిసిల్ల జిల్లా: వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ శుక్రవారం రోజున తనిఖీ చేసి పోలీసు స్టేషన్ పరిసరాలు,రికార్డుల నిర్వహణ,విధులలో భాగంగా మెయింటేన్ చేసే రిసెప్షన్, జీడీ ఎంట్రీ తదితర రికార్డును ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు సైబర్ మోసలపై, మాధకద్రవ్యాల పట్ల జరుగు అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు.

**అనంతరం ఎస్పీ మాట్లాడుతూ...**

ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకొని ప్రాపర్ గా పెట్రోలింగ్ నిర్వహిస్తూ దొంగతనాలు జరగకుండా చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24x7 గస్తీ నిర్వహించాలన్నారు.స్టేషన్ పరిధిలో సైబర్ మోసాల గురించి, గంజాయి వలన కలుగు అనర్ధాల గురించి అవగాహన కల్పించాలని సూచించారు. దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ పట్టణ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు,సిబ్బంది కృషి చేయాలని,అధికారులు సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి శాంతిభద్రతలు అదుపులో ఉంచాలని సూచించారు. రోడ్ ప్రమాదాల కొరకు స్టేషన్ పరిధిలో ప్రతి రోజు వాహనాల తనిఖీ చేపట్టాలన్నారు. స్టేషన్ పరిధిలోని ప్రజలకి మైనర్ డ్రైవింగ్, హెల్మెట్ డ్రైవింగ్, రాంగ్ రూట్, ర్యాష్ డ్రైవింగ్ ,మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల కలిగే అనార్ధల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఎస్పీ వెంట వేములవాడ ఏఎస్పీ శేషాద్రిని రెడ్డి, సి.ఐ వీరప్రసాద్,ఎస్.ఐ అంజయ్య సిబ్బంది అన్నారు.



## జూనియర్ సివిల్ కోర్టు ఇన్చార్జ్‌ని కలిసిన అక్కనపల్లి కరుణాకర్

వాయిస్ టుడే ప్రతిని ధి బోయినపల్లి జూలై 12: వేములవాడ జూనియర్ సివిల్ కోర్టు ఇంచార్జ్ అసిస్టెంట్ ప్రభుత్వ న్యాయవాది (ఏజీపీగా) బాధ్యతలు స్వీకరించిన పొత్తూరి అనిల్ కుమార్ ను బోయినపల్లి మండలం స్తంభంపల్లికి చెందిన అక్కనపల్లి కరుణాకర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ బకాయిలు విడుదల చేయాలని నిరసన

**ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు**

జమ్మికుంట జూలై 12 (వాయిస్ టుడే): తెలంగాణలో విధ్యార్ధులకు పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయంబర్స్ మెంట్ విడుదల చేయడంలో గత ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఇప్పటికైనా ఈ ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ స్కాలర్షిప్ విడుదల చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేయడం జరిగింది.

అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి లద్దునూరి విష్ణు మాట్లాడుతూ.. విధ్యార్థులకివ్వాల్సిన దాదాపు 7 కోట్ల పైగా బకాయిలున్నా యని, స్వరాష్ట్రం వస్తే నిధులు నియామకాలు వస్తా యని విద్యార్థులు కోటి ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో విద్యార్థులకు మొండి చేయి చూపడం చాలా అన్యాయమన్నారు. అదే విధంగా ఫీజు బకా యిలు సరిగా విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థులకు పై చదువులకు సర్టిఫికెట్స్ కోసం వేళ్ళితే కళాశాల యాజమాన్యాలు విధ్యార్థులను ఫీజులు కట్టాలని వేధిస్తున్న పరిస్థితి కనిపిస్తోందని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్య పై ప్రత్యేక శ్రద్ధా పెట్టాలని విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి విద్యార్థులను అందుకోవాలని హెచ్చరించారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు విడుదల చేయాలని లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ధర్నాలు రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సిద్ధు, కౌశిక్, వినిల్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ గుండా వెంకట్రాములు సేవలు సిపిఐ పార్టీ ఎప్పటికీ మరువ లేరు

**కామ్రేడ్ తమ్మెర విశ్వేశ్వరరావు సిపిఐ పార్టీ రాష్ట్ర కంట్రోల్ కమీషన్ సభ్యులు**

తొర్రూర్ జూలై 12 వాయిస్ టూడే: తొర్రూర్ మండలం లోని అమ్మాపురము గ్రామ సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు కామ్రేడ్ గుండా వెంకట్రాములు అకాల మరణం,సిపిఐ గ్రామ శాఖ కు తీరని,లోటు.వెంకట్రాములు తన జీవిత కాలం కమ్యూనిస్ట్ పార్టీ కి,కార్య కర్తల కు అండ గా నిల బడి,మనో ధైర్యాన్ని ఇచ్చిన వ్యక్తి. కామ్రేడ్ వెంకట్రాములు మరణం తో సిపిఐ గ్రామ శాఖ ఒక మంచి వ్యక్తి ని,ఒక నిబద్ధత గల వ్యక్తి ని,కోల్పోటం జరిగింది తెలియ చేశారు.జి వెంకట్రాములు ఎర్ర జెండా నీడ లో తన జీవితాంతం కార్యక్రమాల ను నిర్వహించి,ఈ రోజు చని పోవడం దురదృష్టకరం. ఈ రోజు సిపిఐ గ్రామ శాఖ నాయకులు వారి ఇంటి కి వెళ్లి జి వెంకట్రాములు పార్థివ దేహం పై ఎర్ర జెండా కప్పి,పూల మాల లు వేసి ఘన నివాళ లు అర్పించడం జరిగింది.కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షుడు బూరుగు యాదగిరి,మాజీ సర్పంచ్ లు గూడెల్లి.ఐలయ్య,మామిండ్ల పల్లి రమేష్,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు ఘనపురం లక్ష్మణ్,డిహెచ్ పిఎఎస్ నాయకులు గూడేల్లి ఎల్లయ్య,మాజీ వార్డు సభ్యులు పి సోమయ్య,నకిరెడ్డి సమ్మిరెడ్డి,పార్టీ సభ్యులు పబ్బోజు.యాకాంతచారి,జనగం.శ్రీనివాస్,పంజాల.పాపయ్య,పబ్బొజు.బ్రహ్మాచారి,కొలిఎ ాక.యాకయ్య,యాసారపు.చెన్నమల్లు,తదితరులు పాల్గొని జి.వెంకట్రాములు మరణం పట్ల తమ తీవ్ర సంతాపాన్ని వెలబుచుతూ,కుటుంబాని కి ప్రగాఢ సానుభూతి ని తెలియ జేశారు.జి వెంకట్రాములు ఆశయాలు కొన సాగిస్తామని ఈ సందర్భం లో తెలియ జేశారు.

## మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



తొర్రూర్ జూలై 12 వాయిస్ టూడే: తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ మొబైల్స్ యూనియన్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడి గా జూలూరి కిరణ్ కుమార్,ఉపాధ్యక్షుడి గా జలగం రవికుమార్ ఎన్నికయ్యారు.వారు మాట్లాడుతూ.,తొర్రూర్ పట్టణం లోని మొబైల్ షాపు లు యాజమాన్యం అంత కలిసి ఒక యూనియన్ గా ఉండి కస్టమర్ నుంచి వచ్చే సమస్య ల ను పరిష్కరిస్తూ అలాగే యూనియన్ లో అందరు బాధ్యత గా క్రమ శిక్షణ తో మెలగాలని వారు సూచించారు.మార్వాడీ ల యొక్క ఆధిపత్యాన్ని నియంత్రించడం కోసమై మనమంత కలిసి కట్టు గా ఉండి తొర్రూర్ పట్టణ ప్రజల కి మన వంతు మొబైల్ ఫోన్ ల యొక్క సమస్య ల పరిష్కారాన్ని తక్కువ ధర ల లో చేసి వారి యొక్క మెప్పు ను పొంది అలాగే యూనియన్ యొక్క క్రమ శిక్షణ కట్టుబాట్ల కు లో బడి ముందుకు వెళ్లాలని వారు తీర్మానించారు.కమిటీ లో ప్రధాన కార్యదర్శి గా కొండెళ్ల పూర్ణచందర్,రామ్ రెడ్డి,కోశాధికారి గా చింత సందీప్,సహ కోశాధికారి గా లొంక రాజ్ కుమార్ ఎన్నికయ్యారు.కార్యక్రమంలో యూనియన్, సభ్యులు, తదితరులు,పాల్గొన్నారు.




## మగ్గం శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు అందజేసిన: నాబార్డ్ డిడిఎం

వాయిస్ టుడే న్యూస్, రాజన్నసిరిసిల్ల జిల్లా: ఎల్లారెడ్డిపేట మండలం లోని 20 రోజులలో 60 మంది మహిళలు ఉచిత మగ్గం దిలీప్ చంద్ర సర్టిఫికెట్లను అందజేశారు. మండల కేంద్రంలోని లైన్స్ క్లబ్ భవనంలో నాబార్డ్ డీడీఎం నాబార్డ్ సహకారంతో స్పందన సేవా సొసైటీ ఆధ్వర్యంలో మహిళలకు ఉచిత మగ్గం వర్క్ ట్రైనింగ్ గత ఫిబ్రవరి మాసంలో ప్రారంభించి 20 రోజులపాటు ఉచిత శిక్షణ 60 మంది మహిళలకు శిక్షణ పొందారు. వారికి శుక్రవారం రోజు నాభార్డు డిస్టిక్ డెవలప్మెంట్ మేనేజర్ దిలీప్ చంద్ర చేతుల మీదుగా సర్టిఫికెట్ అండ్ స్టై పాండ్ చెక్కును అందించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... నాబార్డ్ మహిళల కోసం వారి యొక్క ఎదుగుదల మరియు ఆర్థిక స్వలంబన కోసం ఎన్నో పథకాలను తీసుకువస్తుందని, వాటిని వినియోగించుకోవాలని మహిళలతో అన్నారు. ఉచిత మగ్గం వర్క్ శిక్షణ ద్వారా మీరు నేర్చుకున్న పనిని పూర్తిస్థాయిలో మీకు ఉపయోగించుకోవాలని కోరారు. నేర్చుకున్న వారికి మరలా ఒకసారి కూడా రెండు రోజుల ట్రైనింగ్ ఇవ్వడానికి మేము సహాయం చేస్తామని అన్నారు.మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని వారు సూచించారు. వారితోపాటు ఎంపీడీవో సత్తయ్య, ఆర్ఐ సంతోష్,సొసైటీ కోఆర్డినేటర్ గౌతమి టీచర్లు రేఖ, భవాని మరియు 60 మంది మహిళలు పాల్గొనడం జరిగింది. కొత్తగా 30 మంది మహిళలకు ఉచిత మగ్గం వర్క్ ట్రైనింగ్ కూడా డిడిఎం చేతుల మీదుగా మరల ప్రారంభించారు.

## నాలాల విస్తరణ పనులను త్వరతగతిన పూర్తిచేయాలి: కలెక్టర్

**అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలి**

**అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ చర్చ**



వాయిస్ టుడే, హనుమకొండ జిల్లా: వర్షాకాలం దృష్ట్యా నాలాల విస్తరణ పనులను త్వరతగతిన పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. శుక్రవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నాలాల విస్తరణ పనులు, నయీమ్ నగర్ వంతెన నిర్మాణ పనుల పురోగతి, చెరువు శిఖముల ఆక్రమణలు, తదితర అంశాలపై గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే తో పాటు రెవెన్యూ, మున్సిపల్, టౌన్ ప్లానింగ్, సాగునీటి పారుదల, కుడా అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ నాలాల విస్తరణ పనుల విషయంలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ఏ ఇబ్బందులు తలెత్తినా తమదృష్టికి తీసుకురావాలన్నారు. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు నాలాల విస్తరణ పనులను వేగవంతంగా పూర్తయ్యేవిధంగా అధికారులు కృషి చేయాలన్నారు. నయీమ్ నగర్ వంతెన నిర్మాణ పనుల పురోగతి పై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా నాలాల విస్తరణ, నయీం నగర్, ఇతర అభివృద్ధి పనులపై అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డీవో వెంకటేష్, జీడబ్ల్యూఎంసీ అధికారులు రాజయ్య, ప్రవీణ్ చంద్ర, శంకర్ లింగం, కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీంరావు, సీఎంహెచ్వో డాక్టర్ రాజేష్,టౌన్ ప్లానింగ్ సీపీవో వెంకన్న, సాగునీటిపారుదల శాఖ అధికారులు వెంకటేశ్వర్లు, సీతారాం, హర్షవర్ధన్, డీఐవో రాంమోహన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## నాయకన్ గూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు



కూసుమంచి, (వాయిస్ టుడే న్యూస్): నాయకన్ గూడెం వాసవి క్లబ్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు స్టేషనరీ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కూసుమంచి ఎమ్మార్వో సురేష్ కుమార్ మాట్లాడుతూ సమాజంలోని పేదలు అట్టడుగు వర్గాల ప్రజలకు వాసవి క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. స్థానిక ప్రాథమిక పాఠశాల మరమ్మతులకు అవసరమైన నిధులు సంబంధిత శాఖల ద్వారా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం నాయకన్ గూడెం వాసవి క్లబ్ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ను ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కమిటీ అధ్యక్షులు వరగాని లక్ష్మీనారాయణ వాసవి క్లబ్ జిల్లా ఇన్చార్జ్ బూర్ల వేలాద్రి నరసింహ రావు , చైర్మన్ కందిబండ వెంకన్న మాజీ ఎంపీటీసీ కే లింగారెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరన్న , క్లబ్ సెక్రటరీ గోల రంగయ్య, కందిబండ జయప్రకాష్ పంచాయతీ సెక్రెటరీ తులసీరామ్ , ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వర్ణకుమారి మరియు రవీందర్ రెడ్డి ఉపాధ్యాయ ఉపాధ్యాయునిలు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మేడిగడ్డలో పరీక్షలకు అంతరాయం..

**ప్రాణహితకు వరదలతో తీవ్ర ఆటంకం**

**నిపుణులతో నీటి పారుదల శాఖ భేటీ**

**తదుపరి చేపట్టాల్సిన చర్యలపై చర్చలు**

**ఎన్‌డీఎస్ఏ నిపుణులను కలవాలని నిర్ణయం**



హైదరాబాద్, జూలై 12: మేడిగడ్డ బ్యారేజీ వద్ద జియో ఫిజికల్, జియో టెక్నికల్ పరీక్షలు (ఇన్వెస్టిగేషన్లు) అర్ధంతరంగా ఆగిపోయాయి. ప్రాణహితకు వరద క్రమేణా పెరుగుతుండటంతో పరీక్షలను నిపుణుల కమిటీ నిలిపివేసింది. మరోవైపు, జాతీయ ఆనకట్టల భద్రత సంస్థ(ఎన్‌డీఎసఏ) ఇచ్చిన మధ్యంతర నివేదిక మేరకు మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద చేపట్టిన పనులపై శుక్రవారం జలసౌధలో నిర్మాణ సంస్థలు, పరీక్షలు చేసే ఏజెన్సీల ప్రతినిధులతో ఎన్‌డీఎసఏ నిపుణుల కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా నీటి పారుదలశాఖ ఈఎన్సీ బి.నాగేందర్‌రావు మధ్యంతర నివేదిక అమలు పురోగతిని వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు మరింత నష్టం జరగకుండా ఎన్‌డీఎసఏ సూచించిన అత్యవసర మరమ్మతులను పూర్తి చేశామని వెల్లడించారు. మేడిగడ్డలో జియో టెక్నికల్, జియో ఫిజికల్ పరీక్షలు ఎక్కడిదాకా వచ్చాయని కమిటీ ఆరా తీయగా.. పరీక్షల కోసం బోర్ హెూల్స్ వేస్తుండగా ఇసుకతోపాటు నీరు బయటికి వస్తుందని ఆయా ఏజెన్సీల ప్రతినిధులు వివరించారు. ఎన్‌డీఎసఏ నివేదిక ప్రకారం పూర్తిస్థాయిలో బోర్‌హెూల్స్ వేయలేకపోయామని నివేదించారు. పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న ఇబ్బందులు ఎలా అధిగమించాలన్న అంశంపై చర్చించడానికి వచ్చే వారం ఢిల్లీకి వెళ్లి ఎన్డీఎసఏ నిపుణుల కమిటీతో సమావేశం కావాలని నీటి పారుదల శాఖ అధికారుల బృందం నిర్ణయించింది.

## కాకతీయ యూనివర్సిటీలో అర్ధరాత్రి కలకలం




వరంగల్: కాకతీయ యూనివర్సిటీలో అర్ధరాత్రి కలకలం రేపింది. పోతన మహిళా హాస్టల్లో స్లాబ్ పెచ్చులూడింది. విద్యార్థినిలకు తృటిలో ప్రమాదం తప్పింది. అర్ధరాత్రి విద్యార్థినులు రోడ్డెక్కారు. పోతన హాస్టల్ ఎదుట నిరసనకు దిగారు. విద్యార్థినులకు రిజిస్ట్రార్ మల్లారెడ్డి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. విద్యార్థినులు రిజిస్ట్రార్‌ను బంధించే యత్నం చేశారు. తెల్లవారే వరకూ విద్యార్థినుల నిరసన కొనసాగింది. ఇటీవలే ఫ్యాన్ ఊడిపడి విద్యార్థిని తలకు తీవ్ర గాయమైంది. గతంలో ఎలుకలు కొరికి ఓ విద్యార్థినికి గాయాలయ్యాయి. వర్సిటీ హాస్టళ్లలో అపరిశుభ్రత కారణంగా పాములు, కుక్కలు స్వైర విహారం చేశాయి.